విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

మంగళ వారం

26.04.2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-61

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# పోలీస్ కొలువుల ప్రకటన

## నిరుద్యోగులకు శుభవార్త

### మే 2 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అనుమతి



**ఎస్సై ఉద్యోగాలకు ఫిజికల్ టెస్టుల వివరాలు**

- 1600 మీటర్ల పరుగుపందెం 7 ని. 15 సెకండ్లు (పురుషులు)
- 800 మీటర్ల పరుగుపందెం 5 ని. 20 సెకండ్లు (మహిళలు)
- ఎత్తు-167.6సెం.మీ(పురుషులు),152.5సెం.మీ (మహిళలు)
- లాంగ్ జంప్ - 4 మీటర్లు (పురుషులు), 2.5 మీటర్లు (మహిళలు)
- షాట్‌పుట్ - 6 మీటర్లు (పురుషులు), 4 మీటర్లు (మహిళలు)

**ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల పూర్తి వివరాలు**

**ఎస్సై పోస్టులు**

సివిల్ - 414, ఎఆర్ - 66, ఎస్‌ఏఆ సీపిఎల్-5, టీఎస్ఎస్‌పీ-23, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ - 12, డిజాస్టర్ రెస్పాన్స్ - 26, డిప్యూటీ జైలర్ - 8, ఐటీ - 22, పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ - 3, ఫింగర్ ప్రింట్ - 8

**కానిస్టేబుల్**

సివిల్ -4965, ఎఆర్ - 4423, టీఎస్ఎస్‌పీ- 5010, ఫైర్‌మెన్- 610, ఎస్ఏఆర్ సీపీఎల్ -100, డ్రైవర్ - 100, స్పెషల్ పోలీస్ ఫోర్స్ - 390, ఐటీ - 262, వార్డర్ (జైళ్లు) - 136 (పురుషులు), 10 (మహిళలు), మెకానిక్ - 21

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోన్న అభ్యర్థులకు తీపి కబురు చెబుతూ.. పోలీస్ నియా మకాలకు సర్కార్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కానిస్టేబుళ్లు, ఎస్సై పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా 16,027 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది ప్రభుత్వం.. అందులో టీఎస్ఎస్‌పీ బెటాలియన్ కానిస్టేబుళ్లు 5,010, సివిల్ కానిస్టేబుళ్లు 4,965 పోస్టులు, ఏఆర్ కానిస్టేబుళ్లు 4,423 పోస్టులు ఉండగా.. 414 ఎస్సై పోస్టులకు నోటిఫికేషన్ వచ్చేసింది.. ఇక, స్పెషల్ పోలీస్ ఫోర్స్ 390, ఫైర్ 610, డ్రైవర్స్ 100గా పోస్టులు ఉన్నాయి.. మే 2 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం.. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వీవీ శ్రీనివాసరావు వెల్లడించారు. గతంలో ప్రకటించిన విధంగా తెలంగాణలో పోలీస్ నియామకాలకు నోటిఫికేషన్ విడుదలైంది. కానిస్టేబుళ్లు, ఎస్ఐ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.

**పోలీసు ఉద్యోగాలకు ఏజ్ లిమిట్**

**కానిస్టేబుల్ ఏజ్ లిమిట్**

- కనీసం 18 ఏళ్లు నిండాలి
- 1తారీఖు జూలై, 2022 నాటికి 25 ఏళ్లు దాటొద్దు

**ఎస్ఐ ఏజ్ లిమిట్**

- కనీసం 21 ఏళ్లు నిండాలి
- జూలై 1, 2022 నాటికి 28 ఏళ్లు దాటొద్దు

రెండు పోస్టులకు బీసీ/ఎస్సీ/ఎస్టీ మరియు ఈడబ్ల్యూలకు 5 సంవత్సరాలు అదునం

### ఉద్యోగాల భర్తీ విధానంపై జీవో విడుదల

ఉద్యోగాల భర్తీ విధానంపై ప్రభుత్వం జీవో విడుదల చేసింది. పోస్టుల వర్గీకరణ, పరీక్ష విధానాన్ని ప్రకటించింది. గ్రూప్-1లో 19, గ్రూప్-2లో 16, గ్రూప్-3లో 8 రకాల పోస్టులుంటాయి. గ్రూప్-1 పోస్టులకు 900, గ్రూప్-2లో 600, గ్రూప్-3లో 450, గ్రూప్-4లో 300 మార్కులకు ఎగ్జామ్ ఉంటుంది. గ్రూప్-4లో జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్ పోస్టులుంటాయి. గ్రూప్-1 మెయిన్స్‌కు మల్టీజోన్ల వారిగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

## లైఫ్‌సైన్సెస్ సెక్టార్‌లో పురోగమిస్తున్న హైదరాబాద్

ఫెర్రింగ్ ఫార్మాస్యూటికల్స్ ప్రారంభోత్సవంతో మంత్రికెటీఆర్




**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** లైఫ్‌సైన్సెస్ సెక్టార్‌లో హైదరాబాద్ మరింత పురోగమిస్తున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచంలోనే ఉన్నత ప్రమాణాలతో జీనోమ్ వ్యాలీ నడుస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో స్విట్జర్లాండ్‌కు చెందిన ఫెర్రింగ్ ఔషధరంగ సంస్థ ఏర్పాటు చేసిన ఫెర్రింగ్ ఫార్మాస్యూటికల్స్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం కోసం ఫెర్రింగ్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 30 బిలియన్ యూరోలతో ఫెర్రింగ్ కంపెనీ ఏర్పాట యిందన్నారు. టీఎస్ఐఐసీ బయోటెక్ పార్కులో ఏర్పాటైన ఈ ఎలాంట్ ద్వారా 110 మందికి ఉద్యోగాలు లభించాయని చెప్పారు. స్విట్జర్లాండ్ వేదికగా కంపెనీ కార్యకలాపాలు కొనసాగుతాయని వెల్లడించారు. ఇందులో తల్లీబిడ్డల ఆరోగ్యానికి అవసరమైన మందులు తయారవుతాయని వెల్లడించారు.

## డబుల్ ఇళ్లపై నివేదిక ఇవ్వండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** డబుల్ బెడ్ రూం ఇళ్లపై రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ పథకం కింద ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు నిర్మించారు? లబ్ధిదారులకు ఎన్ని కేటాయించారో తెలపాలని స్పష్టం చేసింది. డబుల్ బెడ్ రూం ఇళ్లు అర్హులకు కేటాయించడం లేదంటూ బీజేపీ నేత ఎన్. ఇంద్రసేనా రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. కేంద్రం నిధులతో లక్ష ఇళ్లు నిర్మించారని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో వాటిని లబ్ధిదారులకు కేటాయించడం లేదని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. మరోవైపు డబుల్ బెడ్రూం ఇళ్లను వీలైనంత త్వరగా అర్హులకు కేటాయిస్తామని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. దీనిపై విచారణ జరిపిన సీజే నేతృత్వంలోని ధర్మాసనం రెండు నెలల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

## దావోస్ సదస్సుకు హేమాహేమీలు

### సిఎంలు,మంత్రులతో పాటు కార్పోరేట్ దిగ్గజాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో మే 22 నుంటి 26 వరకు జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వార్షిక సమావేశాలకు భారత్ నుంచి రాజకీయ, వ్యాపార ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ నుంచి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఏపీ నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దావోస్ వెళ్లనున్నారు. ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రభుత్వాధినేతలు, వ్యాపార దిగ్గజాలు, అంతర్జాతీయ సంస్థల సారథులు వీటికి వరుస కట్టబోతున్నారు. భారత్ నుంచి కూడా ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కీలక నేతలు, సీఈవోలు పాల్గొనబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి, కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మై, తెలంగాణ మంత్రి కేటీఆర్, మహారాష్ట్ర మంత్రి ఆదిత్య 2

## జిల్లా వ్యాప్తంగా 412 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

- ధాన్యం సేకరణలో ఇబ్బందులు రాకుండా చూడాలి
- ప్రజాప్రతినిదులతో మంత్రి హరీష్ రావు సమీక్ష



**సిద్దిపేట, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం నేపథ్యంలో ప్రజా ప్రతినిధులతో మంత్రి హరీశ్ రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 412 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.. రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చివరి గింజ కొనే వరకు రైతులకు అందుబాటులో ఉండాలని హరీష్‌రావు సూచించారు. నాడు ఉద్యమంలో.. నేడు అభివృద్ధిలో సిద్దిపేట ప్రధాన భూమిక పోషిస్తుందని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. యాసంగి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదని సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. మెదక్ నియోజకవర్గంలోనే అత్యధికంగా వరి పండించే పాపన్నపేట మండలంలో వేల ఎకరాల్లో రైతులు వరిని సాగుచేశారు. అయితే ధాన్యాన్ని ప్రభుత్వం కొంటామని చెప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు. పాపన్నపేట మండలంలో కొత్తపల్లి రైతు సేవా సహకార 2

## రామలింగేశ్వర స్వామివారి మహాకుంభాభిషేకం


ఉత్సవాల్లో పాల్గొన్న సిఎం కెసిఆర్ • యాదాద్రీశుడిని సేవలు కెసిఆర్ దంపతులు



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** యాదాద్రి సన్నిధిలో ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు పర్యటించారు. ప్రధానాలయంలో స్వామి వారిని కేసీఆర్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసీఆర్ దంపతులను అర్చక బృందం ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత రామలింగేశ్వర స్వామి ఆలయ ఉద్ఘాటన క్రతువులో సీఎం కేసీఆర్, ఆయన సతీమణి శోభ పాల్గొన్నారు. మహా పూర్ణాహుతి, మహాకుంభాభిషేకం పూజల్లో పాల్గొన్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ ఆలయం రామలింగేశ్వర స్వామివారి మహాకుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా జరుగుతున్న ప్రధానాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం కేసీఆర్ దంపతులు. ఎర్రవల్లి నుంచి రోడ్డుమార్గంలో

## చైనా రాజధాని బీజింగ్‌లో హై అలర్ట్

### కరోనా వ్యాప్తితో ఒక్కసారిగా అప్రమత్తం



**బీజింగ్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** కరోనా మళ్లీ విజృంభిరిస్తుండడంతో చైనా రాజధాని బీజింగ్‌లో హై అలర్ట్ ప్రకటించారు. కరోనా వ్యాప్తితో ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. సిటీలో వారం రోజులుగా బయట పడని రీతిలో వైరస్ వ్యాప్తి మొదలయ్యిందని బీజింగ్ లోని వ్యాధుల నియంత్రణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ పాంగ్ జిన్ ఘువో తెలిపారు. అందరూ ఇన్ ఫెక్షన్ బారిన పడుతున్నారని... వారి విస్తృత కార్యకలాపాల వల్ల వైరస్ వ్యాప్తి చెందుతోందన్నారు. ఇలాంటి క్లస్టర్లు పెరుగుతున్నాయని... స్కూళ్లు, కుటుంబాలు, పర్యాటకులతో కరోనా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు. దీంతో గుర్తించిన క్లస్టర్లలో భవన నిర్మాణ కార్మికులు, బడుల్లో పనిచేసేవారికి టెస్టులు నిర్వహించారు. కొవిడ్ కట్టడికి బీజింగ్ కమ్యూనిస్ట్ పార్టీ అధినేత కాయికీ, మేయర్ చెన్ జినింగ్, ఇతర నగర నేతలు రెండు సార్లు భేటీ అయ్యారు. బయటపడని రీతిలో వైరస్ 2

## 370 ఆర్టికల్ రద్దుపై పిటిషన్

### విచారణకు అంగీకరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ఆర్టికల్ 370లోని నిబంధనలను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ పై దాఖలైన పిటిషన్లను కోర్టు వేసవి సెలవుల తర్వాత పరిశీలిస్తామని చెప్పింది. ప్రస్తుతం జమ్మూలో డీలిమిటేషన్‌పై జరుగుతున్నందున పిటిషన్‌పై తక్షణ విచారణ జరపాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. లాయర్ వాదనలను పరిగణలోకి తీసుకున్న సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ హిమా కోహ్లిలతో కూడిన ధర్మాసనం ఇది ఐదుగురు జడ్జిలు విచారించాల్సిన అంశమని, అందుకోసం బెంచ్ ను ఏర్పాటుచేయాల్సి ఉంటుందని చెప్పింది. వేసవి సెలవుల తర్వాత పిటిషన్ల విచారణకు ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. 2019లో కేంద్రం ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం అమల్లోకి తెచ్చింది.కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ రమణ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్లను పరిశీలిస్తోంది.

## ఆర్టీసీ మరో ఆఫర్ ప్రకటన

### కార్గో సర్వీసుల్లో 25శాతం డిస్కౌంట్

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** రంజాన్ సందర్భంగా ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త అందించింది. కార్గో సర్వీసు ఛార్జీలపై 25 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్టు ఎండీ వీసీ సజ్జనార్ ప్రకటించారు. ఆర్టీసీని గాడిన పెట్టేపనిలో భాగంగా ఎండీ సజ్జనార్ వినూత్న పథకాలు ప్రవేశపెడుతున్నారు. ప్రతీ పండగ సందర్భంగా కొత్త కొత్త డిస్కౌంట్లను ఆయన ప్రవేశపెడుతున్నారు. తాజాగా రంజాన్ మాసం సందర్భంగా ప్రయాణికులకు మరో శుభవార్త చెప్పారు టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఆర్టీసీకి సంబంధించిన కార్గో, పార్శిల్ ఛార్జీలపై 25శాతం తగ్గింపు అందుబాటులో ఉంటుంది.ఈ నెల 24 నుంచి మే 3 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆఫర్ లో భాగంగా 5 కేజీల వరకు మాత్రమే ఈడిస్కౌంట్ వర్తిస్తుందని తెలిపారు. ప్రయాణికులు మరిన్ని వివరాలకు 040-30102829, 68153333 నంబర్లను సంప్రదించాలని ట్వీట్ చేశారు సజ్జనార్. ఇప్పటికే టీ 24 టికెట్ ద్వారా 24 గంటలపాటు లీటర్ పెట్రోల్ కంటే తక్కువ ధర 100 రూపాయలకే ఆర్టీసీ బస్సుల్లో 24గంటలపాటు హైదరాబాద్‌లో ప్రయాణించే అవకాశం కల్పించారు. తాజాగా ప్రకటించిన 25 శాతం డిస్కౌంట్ కి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి మరి.

## కొత్తగా 2,541 కరోనా కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** దేశంలో కొత్తగా 2,541 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసులు 4,30,60,086కు చేరాయి. ఇందులో 4,25,21,341 మంది బాధితులు కోలుకున్నారు. మరో 5,22,223 మంది మృతిచెందగా, 16,522 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇక కొత్తగా 30 మంది మహమ్మారికి బలవగా, 1862 మంది వైరస్ నుంచి బయటపడ్డారు. కరోనాబారిన పడుతున్న వారి సంఖ్య నానాటికి పెరుగుతుండటంతో రోజువారీ పాజివిటీ రేటు 0.84 శాతానికి చేరిందని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. మొత్తం కేసుల్లో 0.04 శాతం కేసులు యాక్టివ్‌గా ఉన్నాయని, రికవరీ రేటు 98.75 శాతం, మరణాలు 1.21 శాతంగా ఉన్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు 1,87,71,95,781 వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని, ఆదివారం ఒక్కరోజే 3,64,210 మందికి వ్యాక్సినేషన్ చేశామని పేర్కొన్నది.

## సంపాదకీయం

# జాతీయ ఏకాభిప్రాయం సాధ్యమూనా ?

మోడీని పడగొట్టడమెలా..అంటూ తొడగొడుతున్న పార్టీల్లో జాతీయ ఐక్యత కానరావడం లేదు. జాతీయ విధానాలు ప్రకటించడం లేదు. పదేళ్ల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ కూడా తమ జాతీయ విధానం ఏమిటో ప్రకటించడం లేదు. నిజానికి ప్రజాస్వామ్యంలో ఎవరిని ఎవరు పడగొట్టాల్సిన పనిలేదు. ప్రజలు తలచుకుంటే ఎవరినైనా పడగొట్టి తొడగొడతారు. వారు తలచుకుంటే ఎవరినైనా కూకటివేళ్లతో పెకలించగలరు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, వాజ్‌పేయ్, ఎన్టీఆర్,చంద్రబాబు, లాంటి వారినందరిని ప్రజలే పగడగొట్టారు. ఇది రాజకీయ పార్టీల నేతలు ముందుగా గగమనించాలి. మోడీని పడగొట్టాలను కుంటున్న పార్టీల వారు..ఆయా రాష్ట్రాల్లో తాము ప్రజలకు ఏం చేస్తున్నామో ఆలోచించాలి. ఏ మేరకు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామో అన్ని ఆత్మవిమర్శ చేసుకోవాలి. డబ్బులు పంచిపెట్టే కార్యక్రమాలు తప్ప అభివృద్ధి కార్యాక్రమాలపై ఆయాపార్టీలకు చిత్తశుద్ధి లేదు. ఎంతసేపు కేంద్రం ఏం పెట్టిందన్న ధోరణిలో పాలనచేస్తూ విమర్శలతో కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నికల వ్యూహకర్తగా ప్రచారం అయిన ప్రశాంత్ కిశోర్ కూడా తొడ గొట్టి, రెచ్చగొట్టే కార్యకలాపాలనే చూపిస్తున్నా రు తప్ప ..దేశానికి కావాల్సిన ప్రత్యమ్నాయా మార్గాలను చూపలేకపోతున్నారు. కేవలం పార్టీల్లో దూకకుడు వ్యవహారం తీసుకుని వచ్చి మోడీని దింపుదామన్న నమ్మకం కలిగిస్తున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవకూడదని అన్ని పార్టీలకు కూడా బలంగానే ఉంది. కేంద్రంలో ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రాకూడదని సీఎం కేసీఆర్ ఆలస్యంగా అయినా మేల్కొని పట్టుబడుతున్నారు. ఇందుకోసం తగిన వ్యూహాలు రచించా లని ఆయన ప్రశాంత్ కిశోర్ సూచనలతో ముందుకు సాగుతున్నారు. కేంద్రంలో ఆ పార్టీని ఓడించేందుకు రాష్ట్ర స్థాయిలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలు పరస్పరం రాజీ పడాల్సిన అవసరం ఉంటుంది. తెలంగాణ, ఎపిల్లో కెసిఆర్, జగన్‌లు జాతీయరాకీయాలపై కాంగ్రెస్‌తో సయోధ్యకు కలసి వస్తారా అన్నది కూడా అనుమానమే. ప్రధానంగా జాతీయ రాజకీయాలపై చర్చిస్తున్న కెసిఆర్, ప్రశాంత్ కిశోర్ కేవలం మోడీని దించడంపై గాకుండా.. దేశం గురించి చర్చించాలి. ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా చేపడుతున్న కార్యకలాపాల్లో టీఆర్ఎస్ ఇప్పటికే క్రియాశీలంగా ఉద్యమిస్తోంది. కానీ సహేతుక కారణాలు లేకుండా విరుచుకు పడుతోంది. కాంగ్రెస్‌తోనో, మరో పార్టీతో రాజకీయ విభేదాల కారణంగా జాతీయ స్థాయిలో బీజేపీని వ్యతిరేకించే పక్రియకు విఘాతం కలిగించొద్దని పీకే చెప్పినట్లు, ఇందుకు కేసీఆర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దీంతోపాటు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి, యువత మనోగతం పై ఇటీవల తాను చేసిన సర్వేల నివేదికను ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు పీకే వివరించారని అంటు న్నారు. అయితే ఈ విషయం టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కూడా తెలిసి,ప్రజల్లో వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలు ఆందోళనలో చెందుతున్నట్లు వారి సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎవరిని కదిలించినా ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ గురించే చర్చ జరుగు తోంది. అతను ఎవరి గెలుపు కోసం పని చేస్తాడు తెరాస కోసమా, హస్తం కోసమా అనే ప్రశ్న అందిరిని ఆలోచనలో పడేస్తోంది. కాంగ్రెస్‌లో చేరి నాయకుడిగా ఉండాల్సి వస్తే...సోనియాతో భేటీ తర్వాత కేసీఆర్ ను ఎందుకు కలిశారని కొందరు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌తో చర్చిస్తున్న ప్రశాంత్ కిశోర్ మళ్లీ టిఆర్ఎస్ లేదా ఇతర ప్రాంతీయ పార్టీలతో చేసే చర్చలు కచ్చింతంగా కాంగ్రెస్‌కు తెలియాల్సి ఉంటుంది. నిజానికి మోడీని దించాలను కుంటున్న నేతలు ఇష్టపికీ ఏకాభ్రిప్రాయానికి రాలేదు. అసలు ఆయా పార్టీల్లో ఏం జరుగుతుందో తెలియక పార్టీ శ్రేణులు తికమకపడుతున్నారు. పార్టీ అధిష్ఠానం పీకేతో ఏం మాట్లాడిందో తెలియక కొందరు కాంగ్రెస్ నాయకులు అయోమయానికి గురవుతున్నారు. ప్రశాంత్ కిశోర్ ఇటీవల సోనియాగాంధీని కలిసి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏవిధంగా ఉందో తెలియచేసినట్లు తెలుస్తోంది. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడంతోపాటు ఓ నివేదిక అందచేసినట్లు సమాచారం. అంతకు ముందే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తిరిగి సీఎంను కలువడం కాంగ్రెస్ నాయకులను కలవరపాటుకు గురి చేస్తోంది.కాంగ్రెస్, తెరాస.. పీకే అన్న చందంగా రాజకీయ చదరంగం మారిందన్న భావన వెలువడుతోంది. దీంతో ఈ అంశం ఇప్పుడు బిజెపికి బాగా కలసి వచ్చేలా ఉంది. కాంగ్రెస్,టిఆర్ఎస్‌లు ఒక్కటే అన్న చందంగా బిజెపి ఎదురుదాడికి దిగే అవకాశాలు పెరిగాయి. కాంగ్రెస్, తెరాస.. పీకే అన్నచందంగా రాజకీయ చదరంగం నడుస్తోంది. తాజా పరిస్థితులు తెలిసిన ప్రతి ఒక్కరికి ప్రశాంత్ కిశోర్ ఎవరికోసం అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది.ఇకపోతే ప్రశాంత్ కిశోర్‌కు కూడా పదవులపై ఆశ పుట్టినట్లు కనిపిస్తోంది. అందుకే ఆయన కాంగ్రెస్‌లో చేరి పార్టీ బాధ్యతలను స్వీకరించి అధికార నిచ్చెన ఎక్కాలని చూస్తున్నారు. అందుకే కాంగ్రెస్ లో చేరే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పీకే చేరికను సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధం అవుతున్నారు. అయితే పార్టీలో చేరేముందు ఇతర పార్టీలతో పని చేసేందుకు కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని పీకేకు సుచించినట్లు సమాచారం. సహజం గానే ఇది ఒపపందంలో భాగంగానే ఉంటుంది. అందులో భాగంగానే తెరాసతో కుదుర్చుకున్న ఒప్పందం రద్దు కోసం కేసీఆర్‌తో సమావేశమయ్యారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రశాంత్ కిశోర్ వివిధ ప్రాంతీయ పార్టీలతో చేసుకున్న డీల్స్ రద్దు చేసుకొని కాంగ్రెస్‌లో చేరి తనతోపాటు ఇప్పటివరకు పనిచేసిన సభ్యులకు ఐ ప్యాక్ సేవలు కొనసాగేలా సర్దుబాటు చేసేపనిలో పడ్డారని చెబుతున్నారు. మొత్తంగా ప్రధాని మోడీపైన ప్రజల్లో వ్యతిరేకత లేదనడానికి లేదు. అలాగని విపక్షాలపైనా ప్రజలకు ప్రేమలేదు. కాబట్టి మోడీకన్నా బెటర్ అన్న చర్చ వస్తే తప్ప ప్రజలు ఎవరినీ నమ్మరు. ఈ విషయాన్ని విపక్షాలు గుర్తించి ముందుకు సాగితేనే సఫలం అవుతారు. లేకుంటు బోర్లాపడతారు.

పృద్వీరాజ్ గోసుకొండ
ఎడిటర్

# కాంగ్రెస్ నేతల్లో రాహుల్ పర్యటన టెన్షన్

- వరంగల్ సభను విజయవంతం చేసే యత్నాలు
- కలసికట్టుగా ముందుకు సాగుతున్న నేతలు
- సత్తా చాటాలన్న సంకల్పంతో పిసిసి చీఫ్ రేవంత్

**వరంగల్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడిప్పుడే అంతా ఒక్కతాటిపైకి వచ్చి నడుస్తున్నారు. లోపల విభేదాలు ఉన్నా రాహుల్ సభ కోసం అంతా కలసికట్టుగా ముందుకు సాగుతున్నారు. వరంగల్ సభను విజయవంతం చేసేపనిలో పడ్డారు. వచ్చేనెల 5,6 తేదీల్లో రాహుల్ పర్యటన ఖరారయ్యింది. ఈ క్రమంలో పూర్వ వైభవం కోసం శ్రేణులకు పపార్టీ దిశా నిర్దేశం చేసింది. దేశాన్ని దశాబ్దాల పాటు ఏకచత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెస్ ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. జాతీయ స్థాయితో పాటు తెలంగాణలోనూ గడ్డ పరిస్థితులను ఎదుర్కొంటున్నది. దీనికి ప్రధాన కారణం గ్రూపు రాజకీయాలు. నాయకులు తమకు తాము అధినేతలుగా భావిస్తూ.. వర్గ రాజకీయాలను పెంచుకుంటూ పోతున్నారు. ఆంధ్రలో పార్టీని త్యాగం చేసి మరీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో నాయకుల వైఫల్యం వలన అధికారంలోకి రావాల్సింది పోయి అంతరించే దశకు చేరుకుంది. పిసిసి చీఫ్‌గా రేవంత్ నియమితులు అయ్యాక పార్టీకి మళ్లీ కొంత ఊపిరి వచ్చింది. ఈ క్రమంలో వరంగల్ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేస్తున్నారు. ప్రధానంగా జనసమీకరణతో సత్తా చాటాలని చూస్తున్నారు. అయితే కాంగ్రెస్‌లో ఉన్న గ్రూపు రాజకీయాలు ఆ పార్టీని నాశనం చేస్తున్నదని చెప్పాలి. పార్టీలో నాయకుల మధ్య ఆధిపత్య పోరు.. సీనియర్.. జూనియర్ రాజకీయం కారణంగా ఆ పార్టీ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక పోతున్నది. ముందు ఇంటిని సర్దుకోలేని పార్టీ రాష్ట్రంలో ఏమి రాణిస్తుందనే అభిప్రాయం అందరిలో వ్యక్తం అవుతోంది. కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని ప్రస్తుతం బీజేపీ భర్తీ చేస్తున్నది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పుకోదగ్గ స్థాయిలో స్థానాలు పొందింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాను దక్కించుకున్నది. అనంతరం అధికార పార్టీ టీఆర్ఎస్ వేసిన వ్యూహంలో ఆ పార్టీ చిక్కిపోయింది. ఎన్నికైన వారంతగా మెల్లగా గులాబీ దళంలో చేరిపోయారు. ఆ తరవాత ఏ ఎన్నికలు వచ్చినా నామమాత్రపు విజయాలు కూడా సాధించలేక పోతోంది. కనీసం డిపాజిట్ అయినా కాపాడుకోలేని దీనస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. వీటన్నింటికీ ప్రధాన కారణం పార్టీని గాడిన పెట్టే నాయకుడు లేకపోవడం. దీనికి తోడు నాయకుల స్వయంకృతాపరాధం కారణంగా ఉన్న ఇంటికి నిప్పు పెట్టుకున్న మాదిరి తయారైంది. ప్రస్తుతం పరిస్థితులు చక్కదిద్దేందుకు జాతీయ నాయకత్వం దృష్టి సారించింది. రేవంత్‌రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించి.. అతడికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నది. అయినా కూడా అసమ్మతి స్వరాలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డిని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నోరు మూయించింది. మరికొందరికి కూడా అదే విధంగా చేసి పార్టీని చక్కదిద్దే బాధ్యత మొదలుపెట్టింది. రేవంత్‌రెడ్డి కూడా తనకు వ్యతిరేకంగా ఉన్న నాయకులను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తనను వ్యతిరేకించే పెద్దలను పార్టీ అధిష్టానం ద్వారా నచ్చచెప్పిస్తుండగా.. మిగిలిన వారిని తనదైన మార్క్‌తో తనవైపునకు తిప్పేసుకుం టున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని మరోసారి రాష్ట్రానికి తీసుకుని వస్తున్నారు. మే నెలలో రెండు రోజుల పాటు రాహుల్ పర్యటనతో పార్టీలో పరిస్థితులు సర్దుకుంటా యని తెలుస్తున్నది. ఈ మేరకు రేవంత్ వర్గం ఆ దిశన ప్రయత్నాలు చేస్తున్నది. వరంగల్ సభతో పార్టీ ఉనికిలో ఉందని ప్రజలకు చాటి చెప్పడంతో పాటు తామంతా ఐకమత్యంతో ఉన్నామని రుజువు చేసే ప్రయత్నం ఇది. ఇది విజయవంతమైతే కాంగ్రెస్‌లో జోష్ వచ్చినట్టే. ఇదే జోష్‌ను 2023 వరకు కొనసాగిస్తే అధికారంలోకి రావచ్చన్న ధీమాలో రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే రాష్ట్రంలో పార్టీకి ప్రధానంగా నాయకత్వ లోపం వెంటాడుతున్నది. చాలా నియోజకవర్గాల్లో ఆ పార్టీకి పెద్ద దిక్కు లేరు. అందుకే పార్టీ మాజీ నాయకులను రేవంత్ అడపాదడపా కలుస్తున్నారు. వారందరినీ కూడా పార్టీలో చేర్చుకోవాలని యోచిస్తున్నారు. ఇక సీనియర్లను రేవంత్‌రెడ్డి కలుపుకొని పోయే ప్రయత్నాలు చేస్తున్నారు. జానారెడ్డి, షబ్బీర్ అలీ, కోమటిరెడ్డి సోదరులు, మల్లు భట్టి విక్రమార్క, వీహెచ్, జగ్గారెడ్డి, శశిధర్‌రెడ్డి తదితర నాయకులతో సఖ్యత పెంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. వారితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తే రేవంత్‌రెడ్డికి పార్టీలో తిరుగుండదు. ఒక్కసారి పార్టీలో పట్టు సాధిస్తే ప్రజల్లోకి వెళితే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఇటీవల రేవంత్‌రెడ్డి పెట్టిన సభలు అద్భుతంగా కొనసాగాయి. పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో రేవంత్ సభ ఊహించని రీతిలో విజయవంతమైంది. దీంతో అధికార పార్టీలో కొంత వణుకు మొదలైంది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే హస్తం పార్టీ తెలంగాణలో కొంత మెరుగ్గానే ఉంది. పార్టీ నాయకత్వం కూడా దృష్టి సారిస్తే మళ్లీ పూర్వ వైభవం సాధించే అవకాశం ఉంది. నాయకులంతా ఒకతాటిపైకి వచ్చి రాహుల్ గాంధీ పర్యటనను, ముఖ్యంగా వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నారు. రేవంత్ రెడ్డి, ముఖ్యనాయకులు అంతా వరుస సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే పనిలో ఉన్నారు. ఇక మే6న వరంగల్‌లో జరిగే సభలో కూడా రాహుల్ పొత్తుల మీద స్పష్టత ఇచ్చే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. ఓటమి భయంతో ఉన్న కేసిఆర్ పీకె సర్దుబాటు సమావేశాలను కూడా లీకులు ఇచ్చి.. కాంగ్రెస్ శ్రేణులను కన్ఫ్యూజ్ చేస్తున్నారని విమర్శిస్తున్నారు. త్వరలో ప్రశాంత్ కిశోర్ దీని మీద క్లారిటీ ఇచ్చే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

# దావోస్ సదస్సుకు హేమాహేమీలు

(మొదటి పేజీ తరువాయి..) ఠాక్రేతోపాటు మరికొన్ని రాష్ట్రాల నేతలు హాజరై తమ ప్రభుత్వాల అభివృద్ధి ప్రణాళికల గురించి వివరిస్తాయి. భారత్ నుంచి కనీసం 100 మంది సీఈవోలు, ప్రపంచవ్యాప్తంగా 300 మందికి పైగా ప్రముఖులు ఈ సదస్సు కోసం ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నారు. వారిలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, రిలయన్స్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ, ఆయన వారసులు ఈషా అంబానీ, ఆకాశ్ అంబానీ, బజాజ్ ఫిన్‌సర్వ్ ఛైర్మన్ సంజీవ్ బజాజ్, ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార్ మంగళం బిర్లా, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్, సీరం సంస్థ సీఈవో అదర్ పూనావాలాతోపాటు హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, విప్రో, పేటీఎం, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్ తదితర సంస్థల సారథులు ఉన్నారు.ఈ సదస్సులో వివిధ రంగాల నుంచి 2,000 మందికిపైగా పాల్గొంటారు. జీ7, .జీ20 తదితర కూటముల సభ్య దేశాల ప్రతినిధులూ హాజరు కానున్నారు.

# రామలింగేశ్వర స్వామివారి మహాకుంభాభిషేకం

(మొదటి పేజీ తరువాయి..)ఆలయానికి చేరుకున్నారు.. ముందుగా స్వయంభూ పంచనారసింహుడిని దర్శించుకున్నారు. అనంతరం రామలింగేశ్వరస్వామివారి సన్నిధిలో జరిగే మహాకుంభాబిషేక మహోత్సవంలో పాల్గొని నూతనాలయాన్ని పునఃప్రారంభించారు. తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామివారి చేతుల మీదుగా జరుగుతున్న ఉద్ఘాటన పర్వాలులో సీఎం కేసీఆర్ దంపతులు పాల్గొన్నారు. దర్శనం అనంతరం కేసీఆర్ దంపతులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఉదయం 10.25 గంటలను ధనిష్ఠానక్షత్ర సుముహూర్తాన తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతీస్వామి చేతుల మీదుగా సపరివార రామలింగేశ్వర స్ఫటికలింగ ప్రతిష్ఠ చేశారు. అష్టబంధం, ప్రాణప్రతిష్ఠ, ప్రతిష్ఠాంగహోమం, అఘోర మంత్రహోమం, దిగ్దేవతాక్షేత్రపాల బలిహరణం, శోభాయాత్ర, కలశప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయ మహాకుంభాబిషేకంలో భాగంగా మధ్యాహ్నం మహాపూర్ణాహుతి, అవబృధం, మహాకుంభాభిషేకం నిర్వహించి స్వామివారి అనుగ్రహ భాషణం చేపట్టారు. అనంతరం మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ, ప్రతిష్ఠాయాగ పరిసమాప్తి పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట మంత్రులు జగదీష్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, విప్ ,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, సీఎంవో భూపాల్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ వున్నారు. వీరితో పాటు వైటీడీఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావు, ప్రధానార్చకులు నల్లందిగల్ నరసింహ చార్యులు, ఈవో గీత వున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు పూర్ణకుంభ స్వాగతం పలికారు అర్చక బృందం.తోగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామివారి చేతుల మీదుగా ఉద్ఘాటన క్రతువును నిర్వహించారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ఎంపీ సంతోష్ కుమార్ ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 412 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి..)సంఘంతో పాటు పాపన్నపేట, చీకోడ్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం మండలంలో 36 గ్రామ పంచాయతీలు ఉండగా.. 26 కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. ఐకేపీ పరిధిలో బాచారం, నాగ్సాన్‌పల్లి, గాజులగూడెం, నార్సింగ్, నామాపూర్, అరికెల, శానాయపల్లి, లక్ష్మీనగర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. చీకోడ్, కొంపల్లి, లింగాయపల్లి, అబులాపూర్, అన్నారం, గాంధరిపల్లి, కొడుపాక, కొత్తపల్లి కుర్తివాడ, కొత్తగా ముద్దాపూర్, మిన్‌పూర్, నాగ్సాన్‌పల్లి, పోడ్చన్‌పల్లి, ఎల్లాపూర్, యూసుఫ్‌పేట, మల్లంపేట, పాపన్నపేట, రామతీర్థం గ్రామాల్లో సొసైటీ పరిధిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. మరో మూడు గ్రామాలైనా దౌలాపూర్, పోడ్చన్‌పల్లి, అరెపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఆ గ్రామ ప్రజల నుంచి పెద్దఎత్తున డిమాండ్ ఉండడంతో స్థానిక ఎమ్మెల్యే, అధికారులు సుముఖంగా ఉన్నట్లు తెలియవచ్చింది.

# 111 జీవో ఎత్తివేతకు కేసీఆర్ కుట్ర

## ఆమ్ ఆద్మీ పార్టీ సెర్చ్ కమిటీ చైర్పర్సన్ ఇందిరాశోభన్

**రంగారెడ్డి, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎప్పుడూ ఓట్లు సీట్లు తప్పా, ప్రజా సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఇందిరాశోభన్ ఆరోపించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న కేసీఆర్, ఇప్పుడు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. సోమవారం ఉదయం 10గంటలకు ఎనిమిదో రోజు పాదయాత్రలో భాగంగా ఎల్ బీ నగర్ నియోజకవర్గంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి స్థానిక కాలనీల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న బస్తీ దవాఖానాలను పరిశీలించారు. ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో సరైన వసతులు లేవని అన్నారు. మొక్కుబడిగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల వల్ల ప్రజలకు ఏం ఉపయోగమని ఆమె ప్రశ్నించారు. భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు అంగుళం భూమి కూడా మిగిలే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌కు తాగునీరు అందించే జంట జలాశయాల రక్షణ కోసం తీసుకొచ్చిన 111 జీవో ఎత్తివేతకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. 111జీవో పరిధిలో కొనుగోలు చేసిన వేల ఎకరాల భూములను అమ్ముకునేందుకే 111 జీవోను ఎత్తివేయడానికి కారణమని చెప్పారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం హైదరాబాద్ ప్రజల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నారని విమర్శించారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతకైనా బరితెగిస్తారనడానికి 111 జీవో ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకోవడం ఉదారణగా చెప్పారు. 111 జీవో ఎత్తివేత వల్ల కలిగే నష్టాలపై మేధావులు, పర్యావరణవేత్తలు ఎంత మొత్తుకున్నా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజల భవిష్యత్తు కంటే కేసీఆర్‌కు తన స్వార్థ రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. రాష్ట్ర ఆకాంక్షలకు విరుద్ధంగా పరిపాలన కొనసాగించిన కేసీఆర్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజలే పాలకులుగా మారే సదావకాశం కేవలం ఆమ్ ఆద్మీ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కేజ్రీవాల్ మోడల్ ఆఫ్ డెవలప్ మెంట్ ఇప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి, ఆమ్ ఆద్మీ పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున నాయకులు, యువకులు, విద్యావేత్తలు, మేధావులు ఆసక్తి చూపుతున్నట్టు చెప్పారు. ఎల్ బీ నగర్ నియోజకవర్గంలోని సిరిస్ రోడ్డు నుంచి మొదలైన పాదయాత్ర ఆ తర్వాత శివగంగ కాలనీ, ఎన్టీఆర్



నగర్, రాజీవ్ గాంధీ నగర్, అలకాపురి, సాయి నగర్ కాలనీ, నాగోల్, బండ్లగూడ, ఆనంద్ నగర్ కాలనీ, జైపూర్ కాలనీ మీదుగా మనుసూరాబాద్ వరకు 15 కిలోమీటర్లు కొనసాగింది. ఎనిమిదో రోజు పాదయాత్రలో ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల ప్రజలు వివిధ కాలనీవాసులు చూపించిన ఆదరణకు ఆప్ నేత ఇందిరాశోభన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ పాదయాత్రలో డాక్టర్ పప్పుల సుధాకర్, డాక్టర్ శలేంద్ర కుమార్, మాజిద్, సయ్యద్ గఫ్ఫర్ తదితర నేతలు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చైనా రాజధాని బీజింగ్‌లో హై అలర్ట్

(మొదటి పేజీ తరువాయి..) వ్యాప్తి జరుగుతున్నట్లు గుర్తించడంతో.. అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా కీలక గ్రూపులకు న్యూక్లియర్ యాసిడ్ టెస్టుల నిర్వహణ... క్లస్టర్లుగా గుర్తించిన ప్రాంతాల్లో క్లాసుల నిర్వహణ నిలిపివేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. వైరస్ వ్యాప్తి ఎక్కడి నుంచి జరుగుతోందన్నది తెలియడం లేదని, విస్తృత రీతిలో ఇన్ ఫెక్షన్లు సోకే ముప్పు తీవ్రంగానే ఉందని పెకింగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వాంగ్ యుఏడెన్ తెలిపారు. రానున్న మేడే సెలవుల్లో వారం రోజుల పాటు లక్షల మంది ప్రజలు ప్రయాణాలు చేసే అవకాశం ఉండటంతో... వైరస్ వ్యాప్తి ముప్పు పెరిగే అవకాశముందని అంచనా వేశారు.చైనాలో అతి పెద్ద సిటీ షాంఘైలో కరోనాతో ఒక్కరోజులోనే 39 మంది చనిపోయారు. గత నెల నుంచి కరోనా విజృంభణ మొదలైన తర్వాత ఒక్కరోజులో ఇంత మంది చనిపోవడం ఇదే తొలిసారి. చైనాలో దేశ వ్యాప్తంగా 21 వేల 796 కొత్త కేసులు నమోదైనట్లు చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ తెలిపింది. యాక్టివ్ కేసులు 29 వేల 531కి చేరింది. బీజింగ్ లో కొత్తగా 22 కేసులు బయటపడ్డాయి. చైనా జీరో కొవిడ్ విధానాన్ని అవలంబిస్తుండటంతో.. మహమ్మారి కట్టడికి షాంఘైలోని అనేక ప్రాంతాలు, వీధులు, అపార్ట్ మెంట్లకు వెళ్లే మార్గాల్లో లోహపు బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. దిగువ స్థాయి ప్రభుత్వ సిబ్బంది, వాలంటీర్లు ఇదే పనిలో నిమగ్నమయ్యారు. ప్రజలెవరూ రాకపోకలు సాగించడానికి వీల్లేని విధంగా ఏర్పాట్లు చేశారు.

# కెసిఆర్‌తో ప్రశాంత్ కిషోర్ తెగదెంపుల

- అందుకోసమే కెసిఆర్‌ను కలిశారు
- కెసిఆర్‌ను ఓడించడని పికెప చెప్పే రోజులు వచ్చాయి
- పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ప్రశాంత్‌కిశోర్, సీఎం కేసీఆర్ రెండ్రోజుల భేటీపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం స్పందించింది. తెరాసతో తెగదెంపుల కోసమే కేసీఆర్‌ను పీకే కలిశారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇకపై ప్రశాంత్‌కిషోర్‌కు, తెరాసకు ఎలాంటి సంబంధం ఉండదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎన్నికల వ్యూహకర్త, ఐప్యాక్ సారథి ప్రశాంత్ కిశోర్ భేటీపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పందించారు. తెరాసతో తెగదెంపులు చేసుకునేందుకే పీకే కేసీఆర్‌ను కలిశారని చెప్పారు. ఇక ప్రశాంత్ కిశోర్‌తో తెరాసకు, ఐ ప్యాక్‌కు పీకేకు ఎలాంటి సంబంధం ఉండదని రేవంత్ అన్నారు. తాను ముందు నుంచి చెప్పిందే ఇప్పుడు జరిగిందన్నారు. పీకే కాంగ్రెస్‌లో చేరిన తర్వాత రాష్ట్రానికి వచ్చి తనతో ఉమ్మడి ప్రెస్‌మీట్ పెట్టే రోజు దగ్గర్లోనే ఉందని రేవంత్ చెప్పారు. ఆ రోజు పీకే స్వయంగా తెరాసను ఓడించండని ఆయన నోటి నుంచి చెప్పడం వింటారన్నారు. పీకే కాంగ్రెస్‌లో చేరాక ఆయనకు పార్టీ అధిష్ఠానం మాటే ఫైనల్ అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెరాసతో తెగదెంపుల కోసమే కేసీఆర్‌ను ప్రశాంత్ కలిశారు. ప్రశాంత్ కిశోర్‌కు తెరాసకు ఎలాంటి సంబంధం లేదు. ఐప్యాక్‌తో ప్రశాంత్ కిశోర్‌కు ఎలాంటి సంబంధం ఉండదు. ప్రశాంత్ కిశోర్ కాంగ్రెస్‌లో చేరాక రాష్ట్రానికి వస్తారు. నాతో కలిసి ప్రశాంత్ కిశోర్ ప్రెస్‌మీట్ పెట్టే రోజు దగ్గరలోనే ఉంది. తెరాసను ఓడించాలని ప్రశాంత్ కిశోర్ చెప్పడం మీరు వింటారు. పీకే అంశంపై హైకమాండ్ కమిటీ వేసింది.. నివేదిక తర్వాత సోనియాగాంధీ నిర్ణయం తీసుకుంటారని సీఎల్పీనేత భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పై కావాలని కొందరు పనిగట్టుకొని ఆరోపణలు చేస్తున్నారన్నారు. మాణిక్కం ఠాగూర్ ట్వీట్‌లో తప్పేముందని ప్రశ్నించారు. శత్రువును నమ్మొద్దు అన్నారు.. కానీ శత్రువు ఎవరో చెప్పారా?అని భట్టి విక్రమార్క నిలదీశారు. టీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకునేందుకే ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కేసీఆర్‌ను కలిశారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్‌తో పీకే భేటీపై సోమవారం మీడియతో మాట్లాడుతూ.. ఇక ప్రశాంత్ కిషోర్‌కు టీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు. ఐప్యాక్‌కు పీకేకు ఇక ఎలాంటి సంబంధం ఉండదని తెలిపారు. తాను ముందు నుంచి చెప్పిందే ఇప్పుడు జరిగిందని పేర్కొన్నారు.పీకే కాంగ్రెస్‌లో చేరాక తెలంగాణ రాష్ట్రానికి వచ్చి.. తనతో కలిసి ఉమ్మడి ప్రెస్‌మీట్ కూడా పెట్టే రోజు దగ్గరలోనే ఉందని తెలిపారు. ఆ రోజు పీకే స్వయంగా టీఆర్ఎస్‌ను ఓడించండని ఆయన నోటి నుంచి చెప్పడం మీరు వింటారని పేర్కొన్నారు. పీకే కాంగ్రెస్‌లో చేరాక ఆయనకు పార్టీ అధిష్టానం మాటనే ఫైనల్‌గా ఉంటుందని తెలిపారు.




# వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలి

## కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ

**ఇబ్రహీంపట్నర్డి, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కే ఎమ్ ఎస్ ఫౌండేషన్ లో భాగంగా శ్రీ అర్చన బిల్డర్స్ డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం టిపిసిసి సెక్రెటరీ కొత్త కుర్మా శివ కుమార్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మరియు కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్ ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని ఎంతో అలసిపోయే దూర ప్రయాణాలు చేసి మార్గమధ్యలో చలివేంద్రాలు ఉండడం ఎంతో శ్రేయస్కరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ వెంకట రమణ , ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ సిహెచ్ సత్య




సుబ్రహ్మణ్యం , కౌన్సిలర్లు కుంట గోపాల్ రెడ్డి , రేవళ్ళ యాదగిరి , సంజీవరెడ్డి, భాస్కర్ రావు, నరేందర్ రెడ్డి కృష్ణ , ఇందూరి చెన్నయ్య, రవి, కిషన్, రఘునాథ్ యాదవ్, . అజయ్ గౌడ్, బడ్డి సైదులు,శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బన్నయ్య వ్యక్తిగత విషయాలకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదు

నాయికోటి భాస్కర్ టిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి



**టేక్మాల్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** టేక్మాల్ మండల పల్వంచ గ్రామ నికి సంభందించిన బన్నయ్య వ్యక్తిగత విషయాలు పార్టీకి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ కు ఎలాంటి సంబంధం లేద ఇది కావాలని ప్రతిపక్షాలు ఒక వర్గం వాళ్ళు ఎమ్మెల్యేని ఇబ్బంది పెట్టేందుకు ఎలాంటి చిప్ ట్రిక్స్ చూస్తున్నారు బన్నయ్య టిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకుడు ఐనప్పడికి అతను చేసి ప్రతి వ్యక్తగత విషమలకు పార్టీకి ఎమ్మెల్యే కు సంభందం అనేవాళు ళ్లను తీవ్రంగా హెచ్చరిసిహున్నాము, తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మహిళలకు అండగా రక్షణగా గతం లో ఏ ప్రభుత్వం ఐహంలో లేని విదంగా మహిళలకోసం ప్రత్యేక మైన దీశ అనే ప్రత్యేక మైన చట్టాన్ని తీసుకొాచ్చి మహిళలకు రక్షణ కాలీ పిస్తున అండగా నిలబడ్డ ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ అన్నారు. తిన్మార్ మల్లన్న ఒక జర్నలిజంన్ని అడ్డం పెట్టుకొని జర్నలిజం వృత్తిని అవమనపరుస్తూన్నారు.ఎప్పడికైనా మా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పై బురద జలాడం ప్రతిపక్ష లు మానుకోవాలీ ఎమ్మెల్యే కార్యకర్త అయిన ఎవరఐన మహిళల ను అవమనపరుస్తే ఎమ్మెల్యే ఉరుకోరు. తప్పు చేసిన వారిని చట్టం ప్రకారం వారి పై చర్యలు తీసుకుంటారూ ఎవరివైనా వేక్తి గత విశాలకు ప్రభుత్వ నికి పార్టీకి అంతకట్టగూడదు అని డిమాండ్ చేస్తున్నాము.

## టేక్మాల్ మండల యువకులు బిఎస్పీలో చేరిక



**మెదక్, ఆందోల్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం యువకులు బహుజన్ సమాజ్ పార్టీలోమెదక్ జిల్లా అధ్యక్షుడు మాసన్నగారి నాగరాజులి సమక్షంలో చేరడం జరిగింది. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగమే మేనిపేస్టోగా ఉన్న బిఎస్పీలో చేరినందుకు మరియు డా॥ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ అడిషనల్ డిజిపి విఆర్ఎస్ నాయకత్వంలో పనిచేస్తునందుకు గర్వపడుతున్నామనరు, మహనీయుల ఆశయాలు నెరవేర్చుటలో మవంతు శాయశక్తు లా కృషిచేస్తామనరు.యాదయ్య, మసన్న, నవిన్, మునెత్తుల మలేష్, నాగభూషణం, యాదయ్య, కోటం అనిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన డా॥పట్లోల సంజీవరెడ్డి



**సంగారెడ్డి, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద మండలంలోని కరస్ గుత్తి గ్రామానికి చెందిన వడ్ల మారుతి కుమారుడి వివాహానికి హాజరైన డా॥పట్లోల సంజీవరెడ్డి (పిసిసి సభ్యులు) కొత్త జీవితంలోకి అడుగు పెడుతున్న నూతన వధువరులకు ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ వివాహ వేడుకలకు హాజరైన వారిలో కరస్ గుత్తి సర్పంచ్ సంజీవరెడ్డి, రాజ్‌శెట్, మాజీ ఎంపిటిసి రాంచందారు, మాజీ ఎంపిటిసి నర్సింహులు, గంగా రెడ్డి, సోఫాన్ రావు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బన్నయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సిగ్గు సేటు



**మెదక్ జిల్లా ఆందోల్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని టీఆర్ఎస్ పార్టీ కి బాన్నయ్యకు ఎలాంటి సంబంధం లేదని ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తనే పిఎసిఎస్ డైరెక్టర్ పులి సత్యం అన్నారు సోమవారం మండలంలోని పల్వంచ గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...2018 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున ప్రచారం చేయకుండా కాంగ్రెస్ పార్టీ తరుపునప్రచారం చేశారన్నారు.తరువాత జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి పనిచేశారని పేర్కొన్నారు.గత నాలుగు రోజుల క్రితం పల్వంచ గ్రామంలో బన్నయ్య ఓ మైనర్ బాలికపై అత్యాచారం చేశాడని. ఈ విషయంలో టిఆర్ఎస్ పార్టీ అదదండలతో చేశాడు అనడం సిగ్గుసేటు అన్నారు. నిందితుడు టీఎర్ఎస్ కార్యకర్తలనే కాదు కాబట్టి పార్టీ పై ఇతర పార్టీ నాయకులు బురద జల్లడం సరికాదని మండిపడ్డారు ఏమ్మెల్యే ప్రధాన అనుచరుడు అని అనడం సరికాని హెచ్చరించారు. ఏమ్మెల్యే ప్రజల మనిషి ని చాలా మంది పోటో దిగుతారు. కానీ వ్యక్తి గత విషయాలకు ఏమ్మెల్యే కు ఎలాంటి సంబంధం లేదని ప్రతిపక్షాలు గ్రహించాలని హితోవు పలికారు. గ్రామంలో ఎవరేవరు టీఎర్ఎస్ పార్టీ అని గ్రామంలో గ్రామ కార్యకర్తలకు తెలుసు కానీ ఇతర గ్రామాల వారికి తెలువదన్నరు.అత్యాచార గురైన కుటుంబానికి టీఎర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇందులో గ్రామ పార్టీ అధ్యక్షుడు నాయక్ కోటిరాములు, నాయకులు బేతయ్య, బుమయ్య, లచ్చయ్య, నర్సింలు, బాబు, మల్లేశం, తదితరులు ఉన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ ప్రవేశ పరీక్ష తేదీలు మార్పు




**సంగారెడ్డి, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** సంగారెడ్డి జిల్లా మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్ష తేదీలను మార్పు చేసినట్లు ప్రిన్సిపల్ హేమలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .2022-23 విద్య సంవత్సరానికి పాఠశాలలో ఐదు నుంచి 8వ తరగతి వరకు కళాశాలలో మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ మార్పును గమనించగలరు అని ఆమె కోరారు మైనార్టీ విద్యార్థులు సంబంధిత వెబ్ సైట్లు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోండి తెలంగాణ మైనారిటీ పాఠశాల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు ఉదయం 11 నుంచి 12గంటల వరకు ఐదవ తరగతి మే 22న 6 7 8 తరగతులకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు ఉదయం 10 నుంచి 12 గంటల సెవెన్ డబల్ వరకు నుంచి 12:30 నుంచి 1:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష ఉంటుందని తెలిపారు ఇతర సమాచారం కోసం 7331170817, 8179578161లో సంప్రదించాలని సూచించారు.

## మైనర్ బాలికపై అత్యాచార ఘటన సభ్యసమాజం తలదించుకునే విషయం



**మెదక్, ఆందోల్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధి టేక్మాల్ మండలం లో మండల కాంగ్రెస్ అద్యక్షుడు నిమ్మ రమేష్ మాట్లాడుతూ పాల్వంచ గ్రామంలో నాల్గు రోజులక్రితం మైనర్ బాలికపై అత్యాచార ఘటన సభ్యసమాజం తలదించుకునే విషయం దీన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తున్నాము. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తూ, బాద్యున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. పాల్వంచ గ్రామ టిఆర్ఎస్ నాయకులు ఈ ఘటనకు బాద్యుడు అయిన బన్నయ్యను కాంగ్రెస్ కార్యకర్త అనడాన్ని పూర్తిగా ఖండిస్తున్నాము.తెలంగాణ ఉద్యమం నాటినుండి ఇప్పటివరకు పాల్వంచ గ్రామ నుండి క్రియశీలంగా టిఆర్ఎస్ పార్టీలో పాల్గొన్న సంగతి మీ మండల నాయకులకు తెలియదా..ఉద్యమకాలంలో అధికారంలో ఉన్న మా ప్రజాప్రతినిధుల వాహనాలపై పాల్వంచలో గుడ్లలతో దాడి చేసి కార్యక్రమాలకు అడ్డుతలిగాన సంగతి తెలియదా..బుకబ్జాలు,దౌర్జన్యాలు, హత్యాచారాలు తెలంగాణా రాష్టంలో టిఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారింది.. మొన్న రమాయనంపేట్ నిన్న పాల్వంచ మీ తప్పులను కాంగ్రెస్ పార్టీకి రుద్దుతాము అంటే ఎవరు నమ్మరు..ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మాని బాధిత కుటుంబానికి అండగాఉండలని కోరుతున్నాము.

## సామాన్యుడు బతుకు సాగించేనా...!




**గణపురం, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** సామాన్యుడు బతుకు సాగించేనా? రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంటనూనె ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా టిఎస్ఆర్ టి సి బస్ టికెట్ రేట్లు భారీగా పెంచింది.సామాన్యుడు ఎలా జీవించాలని ప్రజలు అంటున్నారు. కిలో మోటార్ కి ఎంత అంటూ ఒక్కసారిగా భారీగా పెంచిన రేట్లతో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు.

## రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** సోమవారం కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఈనెల 26న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న విషయం తెలిసిందే. కావున మండలం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ హాజరై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం కాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలందరు కలసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పర్యటనతో కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, కార్యదర్శి షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకుడు ఈసం.శంకర్





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఈసం. శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లు ముట్టడి చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా పినపాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో జడ్పీటీసీ పోషం. నరసింహారావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి డివిజన్ నాయకులు జి.వెంకటేశ్వర్లు సబ్డివిజన్ నాయకులు ఎండీ.గౌస్, బొర్రా. వెంకన్న, సనప. కృష్ణ, ఎస్ కె.పిరోజ్, కె. రామకృష్ణ, ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ మండలంలో మూత పడ్డ ముగజీవుల దవాఖానలు




**ఆందోల్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశుసంవర్ధక శాఖ నుండి 2013 నుండి నేటి వరకు సుమారు కొన్ని వేల కోట్ల పశువులను. గొర్రెలు బర్రెలు గేదెలు పాడి పశువులు మేకలు జెర్సీ ఆవులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాల కింద తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క గ్రామంలో పశు సంపదకు పశు పోషణ కు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కానీ మెదక్ జిల్లాలోని అత్యధిక పశు సంపద గల ఏకైక మండలం టేక్మాల్ ఈ మండలంలోని సుమారు 2నుంచి5 లక్షల వరకు పాడి పశువులుఉంటాయి. ప్రజలు విటిపై జీవనోపాధి సాగిస్తుంటారు . మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలు. 15 గిరిజన తండాలు. ఉండగా మండలములో ప్రభుత్వ పశు వైద్యశాలలు టేక్మాల్, వేల్పుగొండ, గ్రామాలలో ప్రాథమిక ఉపకేంద్రలుగా కుసంగి, దనురా,గ్రామాల్లో, సబ్ సెంటర్లగ, ప్రభుత్వ పశు వైద్యశాల ఉండడం విశేషం. కానీ ఇట్టి ప్రభుత్వ పశువైద్యశాలు డాక్టర్లు లేక నిరుపయోగంగా ఉన్నాయి. పశు వు ఆరోగ్య ఉప కేంద్రాల లో ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య సామాగ్రి, పశువులకు మందులు సరఫరా చేయాల్సి వుంటుంది, కానీ పై స్థాయి అధికారులు మత్రం మందులను ప్రవేట్ దవాఖాన లకు అమ్ముకుంటున్నారు. అనే ప్రస్తావన వస్తుంది.అలాగే మండల పరిధిలోని వారాంతపు సంత నిర్వహిస్తారు. ఈ సంతకు వివిధ జిల్లాల నుండి వివిధ మండలాల నుండి పశువులను అమ్మకాలకు కొనుగొలుకు ఈ వారాంతపు సంత పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. మండలంలో ఉన్న గ్రామాలలో ఏ ఒక్క పశువు కైనా ఏదైనా వ్యాధి సోకిన, గలికుంట, వ్యాధులు సోకిన పశువులకు ట్రీట్మెంట్ ఇవ్వడానికి మండలంలోని ఒక్క డాక్టర్ కూడా లేకపోవటం విశేషం, రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి పాడి పశువులను మేకలను ఆవులను గొర్రెలను, పంపిణీ చేస్తే, ముగ జీవులకు ఏదైనా వ్యాధి సోకినతే కనీసం చికిత్స చేయలేని వ్యవస్థ మండల పరిధిలో చవి చూస్తుందని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రం. ప్రభుత్వ పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి టేక్మాల్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామాలలో ఉన్న పశువులకు తగిన వైద్యం అందించాలని కోరుతున్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



**మెదక్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** సోమ వారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు యెస్.పి డా.బి.బాలస్వామి ఐ.పి.యెస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణం దాయర వీదికి చెందిన అనరాసి యశోద కి పాపయ్యతో 18 సంవత్సరాల క్రితం పెళ్లి అయిందని తమకు ఇద్దరు కూతుళ్ళు ఉన్నారని తన భర్త పెళ్లి అయిన కొన్ని సంవత్సరాలు బాగా చూసుకున్నాడని ఆ తర్వాత చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేసి ఆ అప్పులు తీర్చలేక 18 నెలల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడని అప్పటి నుండి తాను తన పిల్లలతో మెదక్ పట్టణం నర్సిఖేడ్‌లో కిరాయి ఇంట్లో ఉంటు కూలి పనులు చేసుకుని పిల్లలను పోషించుకుంటున్నానని తనని తన పిల్లలని అత్తగారి కుటుంబ సభ్యులు ఇంటికి రానివ్వటం లేదని మీతో మాకు ఎటువంటి సంబందం లేదని అంటున్నారని కావున తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని మెదక్ పట్టణ సి.ఐ.కి సూచనలు చేయటం జరిగింది. అలాగే హవేలి ఘనాపూర్ మండలం తొగిట గ్రామానికి చెందిన కుర్మ మోహన్ నుండి నగదు తీసుకుని పొలం రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వకుండా తన పొలంలో వేసిన పంటను సాగు చేసుకొనియకుండా పంటను నష్టపరచిన వారిపైన చట్టపరమైన చర్య తీసుకోని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని హవేలి ఘనాపూర్ యెస్.ఐ.కి సూచనలు చేయటం జరిగింది. సోమ వారం జిల్లా నలుమూలల నుండి పలు ఫిర్యాది దారులు రావడం జరిగినది.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు



**దోమ, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా బొంపల్లి గ్రామ సర్పంచ్ సురేష్ పేర్కొన్నారు. దోమ మండలం బొంపల్లి గ్రామంలో ఆదివారం రోజు సర్పంచ్ కోళ్ళ సురేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉపవాస దీక్ష విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యుమన్ రైట్స్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షఫీ మోయిన్ మొల్సబ్ అక్రమ్ తాహెర్ పాషా, మోయిజ్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ యస్.టి కమిషన్ మెంబర్ వడిత్య శంకర్ నాయక్ కు ఘన సన్మానం



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 25 (అక్షర వెలుగు):** ఆంధ్రప్రదేశ్ యస్.టి కమిషన్ మెంబర్ గా నియమించిన తర్వాత మొదటిసారిగా నాగార్జున సాగర్‌కు వడిత్య శంకర్ నాయక్ విచ్చేసిన సందర్భంగా సోమవారము గిరిజన ప్రజా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్ నాయక్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శంకర్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ బాణవత్ చందూలాల్ నాయక్, జిల్లా నాయకులు సభావత్ చంద్రమౌళి నాయక్, జిపిఎస్ పెద్దవూర మండల అధ్యక్షుడు రామావత్ జగన్ నాయక్, భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.




# చలన చిత్రం



## నేనూ లైంగిక వేధింపుల బాధితురాలినే: కంగనా

బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలతో కాంట్రవర్సీ క్వీన్‌గా పేరు తెచ్చుకుంది. ఓపక్క సినిమాలతో అలరిస్తూనే మరోవైపు సక్సెస్‌ఫుల్ హోస్ట్‌గా దూసుకుపోతోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో వచ్చిన లాకప్ రియాల్టీ షోకు కంగనా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇందులోని కంటెస్టెంట్‌లు ఒక్కొక్కరూ తమ జీవితంలో జరిగిన అనుభవాలను చెప్పి ప్రేక్షకులను షాక్‌కు గురి చేశారు. తాజాగా ఈ షోలోని కంటెస్టెంట్‌తోపాటు తనకు కూడా జరిగిన లైంగిక వేధింపుల గురించి చెప్పుకొచ్చింది కంగనా. జడ్జిమెంట్ డే స్పెషల్ ఎపిసోడ్‌లో కంటెస్టెంట్ మునావర్ ఫరూఖీ తన చిన్నతనంలో తను అనుభవించిన లైంగిక వేధింపుల గురించి తెలిపాడు. 'నా దగ్గరి బంధువులు ఇద్దరు నన్ను లైంగిక వేధించారు. నాకు ఆరేళ్లప్పుడు ఈ లైంగిక వేధింపులు ప్రారంభమయ్యాయి. సుమారు నాలుగైదేళ్లు నరకం చూశాను. ఈ విషయం తెలిస్తే ఏమవుతుందో అని ఇప్పటికీ ఎవరికీ చెప్పలేదు.' అంటూ ఎమోషనల్ అయ్యాడు మునావర్ ఫరూఖీ. ఇలాంటి చేదు సంఘటనను ధైర్యంగా ఇలాంటి పబ్లిక్ ప్లాట్‌ఫామ్‌పై షేర్ చేసుకోవడంతో మునావర్‌పై కంగనా ప్రశంసలు కురిపించింది. తర్వాత తాను ఎదుర్కొన్న లైంగిక వేధింపుల గురించి తెలిపింది.



## మహేశ్ -రాజమౌళి చిత్రంపై ఆసక్తి

### దసరానుంచి షూటింగ్ మొదలయ్యే ఛాన్స్

దర్శకధీరుడు రాజమౌళి తదుపరి చిత్రంపైనే అందరి దృష్టి ఉంది. ఆయన తర్వాత చేయబోయేది మహేశ్ బాబుతోనే అని అందరికీ తెలిసిన విషయమే. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ తొలిసారిగా నటిస్తున్న చిత్రం అవడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే.. ఈ ఇద్దరి కలయికలో ఎలాంటి సినిమా వస్తుంది అనే విషయంలోనూ ఆసక్తి మామూలుగా లేదు. గతంలో రైటర్ విజయేంద్ర ప్రసాద్ ఆఫ్రికన్ బ్యాక్ డ్రాప్ లోని అడ్వెంచరస్ స్టోరీని మహేశ్ బాబు కోసం సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. సౌత్ ఆఫ్రికా రైటర్ విల్బర్ స్మిత్ కు తను, రాజమౌళి అభిమానులమని.. ఆయన స్ఫూర్తితోనే ఓ కథను రెడీ చేస్తున్నట్టు కూడా విజయేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ లో ఆయన ఫుల్ బిజీగా ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం మహేశ్, జక్కన్న మూవీ ఈ దసరాకి గ్రాండ్‌గా లాంఛ్ కానుందని అంటున్నారు. ఆలోపు స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేయబోతున్నారట. గత చిత్రాల్లాగానే ఈ సినిమాకి కూడా రాజమౌళి ఎక్కువ రోజులే టైమ్ తీసుకుంటున్నారని టాక్. మహేశ్ సైతం ఆయనకి బల్క్ డేట్స్ ఇచ్చి అన్ని రోజులూ లాక్ కాబోతున్నారు. ఆ లోపు త్రివిక్రమ్ దర్శకత్వంలో తన 28వ చిత్రాన్ని మహేశ్ కంప్లీట్ చేయబోతున్నారు. హారిసన్ ఫోర్డ్ హాలీవుడ్ సిరీస్ 'ఇండియానా జోన్స్' తరహాలోని అడ్వంచరస్ మూవీగా ఈ సినిమాని తీర్చిదిద్దబోతున్నట్టు తెలుస్తోంది. మరి ఈ సినిమాతో మహేశ్ ను రాజమౌళి ఏ రేంజ్ లో ఎలివేట్ చేస్తాడో చూడాలి.




## ఆచార్యకు ముందే భారీగా ప్రమోషన్స్

మెగాస్టార్ చిరంజీవి, మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోలుగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన మెసేజ్ ఓరియెంటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఆచార్య' భారీ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. అలాగేప్రమోషన్ వర్క్స్ కూడా భారీగానే సాగుతున్నాయి. ఈ నెల 29న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో ఈ సినిమా విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్ని వేగవంతం చేశారు. అందులో భాగంగా ఇటీవల ఈ సినిమా ప్రీరిలీజ్ వేడుకల్ని చాలా గ్రాండ్‌గా నిర్వహించారు. ఇంతకు ముందు విడుదలైన ఆచార్య చిత్రం టీజర్స్, ట్రైలర్, సింగిల్స్ కు బ్రహ్మాండమైన రెస్పాన్స్ వచ్చింది. దాంతో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాకి ప్రీరిలీజ్ బిజినెస్ ఓ రేంజ్ లో జరిగింది. తాజా సమాచారం ప్రకారం 'ఆచార్య' చిత్రానికి రూ. 133 కోట్లు ప్రిరిలీజ్ బిజినెస్ జరిగినట్టు తెలుస్తోంది. అందులో నైజామ్ కు ఏకంగా రూ. 38 కోట్లు బిజినెస్ జరుగగా.. సీడెడ్ రూ. 20.05 కోట్లు బిజినెస్ జరిగినట్టు సమాచారం. అలాగే.. యూఏ బాక్సాఫీస్ వద్ద రూ. 13 కోట్లు బిజినెస్ జరిగింది. ఇంకా ఏపీ, తెలంగాణా కలిపి మొత్తంగా రూ. 109.2 కోట్లరు బిజినెస్ జరిగినట్టు సమాచారం. కాజల్ అగర్వాల్, పూజా హెగ్డే కథానాయికలుగా నటించిన ఈ సినిమాకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తిరు ఛాయా గ్రహణం నిర్వహించారు.

## ఆచార్యకు హీరోయిన్ వద్దనుకున్నాం అందుకే కాజల్ పాత్రను తొలగించాం: కొరటాల

'ఆచార్య'ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి సినీ ప్రియుల మదిలో మెదిలిన ఓకే ఒక ప్రశ్న ఈ మూవీలో కాజల్ ఉందా? లేదా? ఉంటే ట్రైలర్‌లో ఎందుకు చూపించలేదు? ఒకవేళ ఆమె పాత్రని తొలగిస్తే.. కారణం ఏంటి?. తాజాగా ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం ఇచ్చాడు దర్శకుడు కొరటాల శివ. ఆచార్య నుంచి కాజల్‌ని తొలగించినట్లు స్పష్టం చేశాడు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఆయన ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాజల్ పాత్ర గురించి క్లారిటీ ఇచ్చాడు. 'సినిమా అనుకున్నప్పడు.. హీరో అన్నాక హీరోయిన్ పక్కా ఉండాలి అనుకున్నాం. అందుకే హీరోయిన్ కోసం ఓ ఫన్నీ క్యారెక్టర్ క్రియేట్ చేశాం. కాజల్‌తో నాలుగు రోజుల పాటు షూటింగ్ కూడా చేశాం. కానీ 'ఆచార్య'పాత్రకు లవ్ ఇంట్రస్ట్ ఉంటే బాగుంటుందా? లేదా? అనే డౌట్ వచ్చింది. అదే సమయంలో కరోనా లాక్‌డౌన్ వచ్చింది. అప్పుడు బాగా ఆలోచించాను. నక్సలిజం సిద్ధాంతాలు ఉన్న వ్యక్తికి లవ్ ఇంట్రస్ట్ పెడితే బాగోదు. పాటలు పెట్టలేం. ముగింపు సరిగా ఉండదు. అంత పెద్ద హీరోయిన్‌తో అలాంటి పాత్ర చేయిస్తే బాగోదు అనిపించింది. ఆమెను తప్పుగా వాడుకుంటున్నట్లు అనిపించింది. అదే విషయాన్ని చిరంజీవిగారికి చెబితే, కథకు ఏది అవసరం అయితే అది చెయ్ అన్నారు. ఈ విషయాన్ని అందరితో షేర్ చేసుకో అని చెప్పారు. కాజల్‌కు ఇదే విషయాన్ని చెప్పాను. ఆమె అర్థం చేసుకున్నారు. అందంగా నవ్వి.. అందరినీ మిస్ అవుతున్నాను. తప్పకుండా ఫ్యూచర్‌లో కలిసి సినిమా చేద్దామని అన్నారు. అలా కాజల్ పాత్రను తొలగించాం' అని కొరటాల చెప్పుకొచ్చారు. అయితే లాహేలాహే సాంగ్‌లో కాజల్ ఉంటుందా లేదా? విషయంపై మాత్రం కొరటాల క్లారిటీ ఇవ్వలేదు. సినిమా చూసే తెలుసుకోవాలని చెప్పారు. సురేఖ కొణిదెల సమర్పణలో నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో రామ్‌చరణ్, పూజా హెగ్డే కీలక పాత్రల్లో నటించారు. ఏప్రిల్ 29న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## మహేశ్ బాబు సరసన శ్రీలీలకు ఛాన్స్

సూపర్‌స్టార్ మహేశ్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలోని మూడో చిత్రం ఫిబ్రవరిలో గ్రాండ్‌గా లాంఛ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకి త్వరలోనే మంచి క్యాచీ టైటిల్‌ను ప్రకటించబోతున్నారు. 'సర్కారువారి పాట' చిత్రం షూటింగ్ కారణంగా మహేశ్ - త్రివిక్రమ్ కాంబో మూవీ సెట్స్ పైకి వెళ్ళడానికి ఇప్పటివరకూ లేటయింది. ఇటీవల 'సర్కారువారి పాట' చిత్రం షూటింగ్ కంప్లీట్ కావడంతో ఈ చిత్రానికి ఇప్పడు రూట్ క్లియర్ అయింది. అతి త్వరలో చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఇంతకు ముందు 'అతడు, ఖలేజా' లాంటి చిత్రాలతో అభిమానుల్ని అలరించిన నేపథ్యంలో కొత్త చిత్రంపైనా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా మహేశ్ బాబు సరసన బుట్టబొమ్మ పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో మరో గ్లామరస్ బ్యూటికి కూడా స్పేస్ ఉండడంతో దర్శకుడు త్రివిక్రమ్ 'పెళ్ళిసందడి' సుందరి శ్రీలీలని సంప్రదించారట. ముందుగా ఈ సినిమాలో నటించడానికి శ్రీలీల ఆసక్తి చూపించలేదట. త్రివిక్రమ్.. సినిమాలోని ఆమె పాత్రని, కొన్ని సన్నివేశాల్ని వివరించడంతో శ్రీలీల చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మహేశ్, శ్రీలీలపై ఓ అదిరిపోయే డ్యూయెట్ ను కూడా ప్లాన్ చేశాడట త్రివిక్రమ్. ఇక ఈ సినిమాలో మహేశ్ బాబు సరికొత్త మేకోవర్ తో అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేయబోతున్నారట. అలాగే మహేశ్ పాత్ర కూడా నెవర్ బిఫోర్ స్థాయిలో ఉండబోతున్నట్టు సమాచారం. తమన్ సంగీతం అందిస్తుండగా.. మహేశ్ తండ్రిగా అనిల్ కపూర్ నటిస్తున్నారని వార్తలొస్తున్నాయి.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com